Regd No M 3289 | విడిప్రతిక అణా | Regd No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | మే ౨౭ వ తేది ౧౯౩౭ గురువారము | అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౨ | త్రూపుబజారు హైదరాబాదు - దక్కన్. | సంచిక ౬

ప్రాచీన హైందవ నాట్యకళ

భాష

—— శ్రీ గజపతిరావ్ వర్మగారు

[illegible]

ప్రదర్శనశాల సంస్కృత ప్రదర్శనములు

శ్రీ గజపతిరాయవర్మ—

[illegible]

మద్రాసులో మరల అలజడి

మద్రాసు, మే ౧౯ —

[illegible]

మధ్యదరాసముద్రములో బ్రిటిషు అధికారము నాటంకపరచుటకు ముస్సోలినీ యత్నము

[illegible]

కేంద్రశాసనసభకు కాంగ్రెసు అభ్యర్థి పోటీలేకుండ ఎన్నుకొనబడుట

[illegible]

[illegible]

మా చిన్న కథ

దొరసాని

[illegible]

* * * *

[illegible]

"జయశ్రీ"

(౦౦. వా. సే. న. వత్సరము)

[illegible]

మహేంద్ర దాధారులు

[illegible]

ఒక సలహా

[illegible]

పనులు

[illegible]

తెలంగాణా వార్తలు

కందికటుకూరులో హత్య

(విలేఖరి)

సిరిసిల్ల; ౧౮-౫-౩౭:-

సిరిసిల్ల తాలూకాలో కందికటుకూరు అనుగ్రామ జాగీరులో గడచిన సోమవారము రాత్రి వేళ ఒక కోమటి అకూచివచ్చిన భార్యపిల్లలున్న హితులతో బయటగాలికి పరుండియుండెను- ఎవడో ఒక చోరుడు మరికొందరు చోరులువచ్చి ఆకోమటి ఇంట్లో దొంగతనము చేయదలచి, [ఇంటియజమానిని చంపిన ఇష్టమువచ్చినట్లు ఇల్లంత తిరిగి దోచుకోవచ్చునను యూహతో] ఆకోమటి తలనునరికిరి- ఇల్లుదోచుకొని పోవుచుండగ కోమటిభార్యకు తెలివివచ్చి దొంగఅనెను, దొంగలు ఆమెకుఅమెబిడ్డకు గొప్పగాయములు గావించిపారిపోయిరి- పోలీసువారు చంపినవానిని వెతుకుచున్నారు- బుధవారమువాడు పీనుగ సిరిసిల్ల ఆసుపత్రికి తేబడినది-

సిరిసిల్లలో కలరా

౧౮-౫-౩౭- బుధవారముసాయంత్రము ఒక చెడిపిల్ల దినమెల్లచిన్నపనులు-ఇల్లుఅలికి బొమ్మలఇండ్లు అలుకుకొని, చిల్లరపనులు చేసి సాయంత్రము రెండుమూడుసార్లు కక్కుకొనిబలహీనపోయి మరణించినది- సిరిసిల్లజనులందరు కలరాయని భయపడుచున్నారు-

ఎండ

సిరిసిల్లలో ఎండవేడిమి చెప్పవలవికాదు- ఉద్యోగులందరు సిరిసిల్లలోనే యున్నారు- వుద్యోగులు సాహుకారు ఇండ్లలోనే యున్నారు- రైతులు తావారి నూతికి వరఖాస్తులు పెట్టుకొనుచున్నారు-

వైశ్యస్వామి వితంతూద్వాహముల నొప్పుకొనుట

(విలేఖరి)

లక్షెట్టిపేట. మే. ౨౩, ౧౯౩౭.

కాలమానము

ఇచ్చట ఎండలు బాగుగా కాయుచున్నవి. నిన్నటిదినము పరండాలో ౧౧౦ డిగ్రీలవరకు హెచ్చినది. ఆకాశము కొంచెము మేఘావృతముగానున్నది మొన్నటినుండి గాడ్పులు ఆరంభించినవి.

ఉద్యోగస్థుల మార్పులు, సెలవులు

ఇచ్చటనుండి తహశ్శీలుదారుగారు సెలవుపైవెళ్లియుండిరి, వారిస్థానమున వరంగలునుండి మరియొకరువచ్చిరి. తహశ్శీలుదారు సాహెబుగారు తమసెలవును 1మాసములవరకు పెంచుదురని వినికిడి.

కొత్వాల ముంతజింగారు ఓరుగల్లుకు మార్పబడిరి. వారిస్థానమున నమ్నూరునుండిమరియొకరువచ్చియున్నారు. ఇక్కడికొత్వాలి ముంతజింగారి మార్పుసందర్భమున నమ్నూరుదొరవారికి ఈగ్రామములోనున్న బంగ్లాలోవీడ్కోలు విందొసగబడినది, హిందూ మహమ్మదీయోద్యోగులిందు సమముగాపాల్గొనిరి, అబంగ్లాలో అద్దెకున్న బ్రాహ్మణులవిందులో పాల్గొనునదృష్టములేకపోయినను విస్తరాడలకుమాత్రము మరుసటియుదయము ఎత్తివేసి తామున్న ఇల్లు తామే బాగుచేసికొను నదృష్టము మాత్రము తప్పలేదు.

వితంతూద్వాహ ప్రశంస

మొన్న సీనదుమ అసిఫాబాదునుండి వైశ్యుల గురువుగారు వచ్చియుండిరి. ఇచ్చటి వైశ్యులలో ముందంజవేయు కొందరు వారిని వితంతూద్వాహములు చేయవచ్చునాయని ప్రశ్నింపగా వారుదారభావముతో దానియందు తప్పులేదనియు, సంఘసభ్యులందరు నేకమైనయెడల మంచిదనియునుడివిరట.అంతట వారియందు మంచియుత్సాహము జనించినది- కానిమరల ఏపుడకలుఅడ్డుపడినవోగాని పానకములో,అగ్రుక్కమంగుడుపడక, గొంతులో నేలగి, గరళకంఠత్వమువహించిఅయుత్సాహపు టంకురము సుమాడ్చివేసినది. ఇంకినమూలచ్ఛేదము కాలేదనిఆశ. వితంతుబిడ్డలకష్టములు కన్నవారికి తెలియవలెనుగాని సత్కార్యములను చెడగొట్టు దుర్మార్గులకేమ తెలియును:

పరిశోధనాంశము: ఒక సమస్య

ఆడుపిల్లలు పెండ్లికెదిగినను వరులుదొరుకని యెడలరజస్వలానంతరవివాహములు ఆచారవిరుద్ధముగనుక. ఆట్టిపిల్లలకు ఆహారము తగ్గించినయెడల,మఱికొంతకాలమువఱకు (బహుశ వరుడు దొరికేవఱకు) రజస్వలకాకుందురేమో యని కొందఱూహించుచున్నారు. ఇదిశరీర శాస్త్రజ్ఞులు పరిశోధించ వలసిన విషయములలో నొకటి.

బాలభారతి ఆంధ్రభాషానిలయము
[షంషాబాద్]

శ్రీయుత అక్కినేపల్లి జానకిరామారావుగారు పైనిలయమునకు రూ ౫౦ల విరాళము దానపూర్వకముగా యిచ్చియున్నారు- శ్రీవారికి కృతజ్ఞతావందనము లర్పించుచున్నాము-

విధేయుడు
యం- భోజిరెడ్డి,
కార్యదర్శి.

శంకర విజయము

(విలేఖరి)

చరిత్ర రత్నాకరబిరుదాంకిత శ్రీ విజ్ఞానాంధ్రభాషానిలయము వెలగొండపల్లిలో బ్రహ్మశ్రీ పెండాలశేషాద్రిరావువకీలు. గండికోటలక్ష్మీనారాయణగార్ల ప్రోత్సాహముచే,బ్రహ్మశ్రీ-పండితతర్కకేసరి విద్వాన్ పైడిమర్రి చంద్రశేఖరశాస్త్రిలవారి ఆధ్యక్షతన శ్రీమద్భగవత్ మతాచార్య ఆదిశంకరాచార వర్ధంత్యుత్సవము జయప్రదముగా నైదుదినములు అన్నప్రదానములచే కొనసాగింపబడెను. అందుబాల్యావస్థనుగల్గిన శంకరభగవత్పాదాచార్యులకును, మండనమిశ్రేశ్వరయనకును, గల్గిన వాదప్రతివాదములు ప్రతిభావిశేషములవర్ణించిన విద్వాన్ గారి కౌశలము ప్రశంసనీయము. ఉదయము అద్వైతమత సిద్ధాంతమును సాయంత్రము శంకరవిజయ కాలక్షేపమును క్రమముగా నైదుదినములు శ్రీతర్కకేసరిగారిచే నిర్వర్తించబడెను- రాత్రికాలమున శ్రీసీతారామచంద్ర నాట్యమండలి వారి భజనలు యథోచితముగా జరిగెను.

కరీంనగరము జిల్లా పర్యటనము

(విలేఖరి)

౧౩౪౬ ఫ. తీరు ౧౫వ తేదీ ఉదయము ౫గం లకు హైదరాబాదు నగరమునుండి ఆంధ్ర మహాసభాధ్యక్షులగు శ్రీయుత కొండా వెంకట రంగారెడ్డిగారు, స్థాయిసంఘ కార్యదర్శులగు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి బి.ఏ.బి.ఎల్. గారు, మా. హనుమంతరావుగారును కరీంనగరము జిల్లా పర్యటనమునకై బయలుదేరిరి. ఆనాడు ఉదయము ౯ గంటలకు గోలెంటాల గ్రామసమీపమున రోడ్డునుండి మరలి ప్రక్కన మూడు మైళ్ళదూరమున నున్న గంభీరరావుపేట ప్రవేశించిరి.

గంభీరరావుపేట

సిరిసిల్ల తాలూకాలోని ఈ గ్రామము యొక్క జనసంఖ్య సుమారు ౫వేల౫నూర్లు. వీరిలో దాదాపు రెండువేలు మహమ్మదీయులు. ఈగ్రామమునుండి ప్రభుత్వమువారికి సంవత్సరమునకు దాదాపు పదివేల ఆదాయము వచ్చుచుండును. చాల పెద్దగ్రామము. ఇచ్చట ప్రభుత్వమువారు మిడిలుస్కూలు స్థాపించిరి. ఇప్పటివరకు అరవత్తరగతులకు బోధించుచున్నారు. ముందు సంవత్సరము పూర్తిగా మిడిలు కాగలదు. బాలికల పాఠశాలలు రెండు కలవు. ఒకటి మహమ్మదీయులకు, ఒకటి హిందువులకును ఉద్దేశింపబడినవి. బాలురపాఠశాలలో దాదాపు 300 బాలురున్నారు. మహమ్మదీయ బాలికా పాఠశాలలో డెబ్బదిమందియు హిందూబాలికా పాఠశాలలో ౫౦ మందియు బాలికలు కలరు. ఇచ్చట ప్రైవేటు పాఠశాలలు లేవు. యూనానీ వైద్యశాల యొకటి లోకల్బోర్డు నుండి నడుపబడుచున్నది. హకీంసాహెబునకు నెలకు౨౫రు. జీతము. మందులకు సం॥ ౫౦రూపాయలిచ్చెదరని తెలిసినది. వీరుకాక గ్రామములో మువ్వురు ఆయుర్వేద వైద్యులున్నారు. వారికి ప్రభుత్వ సహాయము ఏమియు దొరకుటలేదు. అయినను గ్రామస్థులలో ఎక్కువమంది వీరివలననే వైద్య సహాయము పొందుచున్నారు. ఇచ్చట నఫాయీ ఏర్పాటులకొరకు లోకల్బోర్డుకమిటీ (తహస్సిలు) తరఫున ఒక చప్రాసిని, గుండెని, గుమస్తా పాఠును, లాంతరుబొమ్మలవారని ఏర్పాటు చేసియున్నారు. ఇది ప్రశంసనీయమైన సంగతియే. ఇచ్చట మూడు దేవాలయములు కలవు. నీటి సరఫరాయనుండి మాతృభూమి నజాయమ్యా సబీబు. ఈరు గాహాకలవు. హిందూ మహమ్మదీయులు స్నేహభావముతో మెలగుచున్నారు. పరస్పర కలహములులేవు. ఇటీవలలో సాహసము ఇచ్చట జేరే తాలాబు భూములు పన్నుల యనుపస్థా లటికిపుగతాలు దోషసలాసరు. జేరేబావు లీకిరిభూములకు గుగాలు. ఇదిచాలా హెచ్చు అని రైతులు అనుకొనుచున్నారు. సర్కారీ పశువైద్యుడు అప్పుడప్పుడు వచ్చిపోవుచుండును గాని జనులు ఆయన వైద్యమును అంతగా సంతోషించుటలేదు. గ్రామపశువులకు కావలసినంత గాయరాను భూమిలేదు.

ఇచ్చటి వైశ్యుల గృహములు ౩౦వరకు ఉన్నవి. వర్తక సంఘము నడచుటలేదు. వంతులపద్ధతి ఇంకను జారిఉన్నది. దీనివలన కోమట్లకు అనవసర ముగు నష్టము కలుగుచున్నది. నల్లగొండ జిల్లా గ్రామములలో ఈ వంతులపద్ధతి విశేషముగా నుండెను. కాని ఆంధ్రోద్యమ వ్యాప్తి వలన వర్తకసంఘము ఏర్పడినందున వంతులపద్ధతి ఎగిరిపోయినది. ఇచ్చటివారును సంఘముగా ఏర్పడినచో ఈ లోపము నివారణ కాగలదు. సంవత్సరమునకు దాదాపు రు.౧౦౦లవరకు ఉద్యోగస్థులిచ్చుటకు గాను వరలవలన వర్తకులకు నష్టము కలుగుచున్నదని వర్తకులవలన తెలిసినది.

సుమారు ౧౦మాసముల క్రింద దువ్వము తాలూకదారు. లివాప్పిలుదారుగారు యిక్కడికి వచ్చి దేవుడేరోలవద్ద దుకాణము నుంచిపింపి పెట్టుకొనిరట-కానిసాధ్ధ్యి అప్లకేవకల వలన ముక్కాందారునకు నష్టము కలిగినందున, వర్తకులు దరఖాస్తు పెట్టుకొనినచో

దారు ఇకముందు ఇట్టి పెద్ద ఉత్సవములో దుకాణములు కొండపులవద్ద పెట్టవలసిన అవసరము లేదనియు పటేలుపట్వారీలు యికముందు వర్తకవిషయమున లొందరపెట్ట కూడదనియు హుకుము జారీచేసిరి. (నం రాసీ- నివాక ౪౪౬ తా॥ ౧౫-౧౨-౧౩౪౫ఫ) ఇది వర్తకులకు సుఖప్రదమే.

గంభీర గ్రంథాలయము

ఇచ్చట కొన్ని సంవత్సరముల కింద స్థాపింపబడిన ఈ గ్రంథాలయము పని సరిగా జరుగక నిద్రావస్థలోనుండెను-ఆ౦ధ్రమహాసభాధ్యక్షులు, నారిపరిజనము దయ చేసిన ఈ సందర్భమున గ్రంథాలయపునరుద్ధరణమునకై ఏర్పజరిగినన్ని ర్వహణమునకై ఈ క్రిందివారు కమిటీగా నేర్పడిరి.

[౧] లక్ష్మారెడ్డి గోపాలరెడ్డి గారు అధ్యక్షులు
[౨] మామిడాల రామారావు గారు ఉప ,,
[౩] బచ్చు నారాయణగుప్తగారు కార్యదర్శి
[౪] రేనిఖెందమల్లయ్యగారు సహా ,,

సభ్యులు

[౫] లక్ష్మారెడ్డి రాజరెడ్డి గారు
[౬] బచ్చునరసయ్యగుప్తగారు
[౭] భట్టరు నరసింహాయగారు
[౮] కటకం మృత్యుంజయరావుగారు
[౯] మందారామదాసు గారు

సన్మానము

నగరమునుండివచ్చిన మహాశయులకు గ్రామవాసులు, శ్రీయుత లక్ష్మారెడ్డి గోపాలరెడ్డి [మాలిపటేలు]గారి నాయకత్వము క్రింద, సుమారు ౨౦౦మంది గ్రామము బయటకువచ్చి ఎదుర్కొని ఊరిలోనికి తీసుకొనివచ్చిరి-శ్రీ రేకాయిగారి యింటివద్ద గ్రామస్థులందరు వచ్చిరి-వివిధ విషయములు చర్చింపబడినవి. గ్రామస్థులు ధారాళముగా తమ అభిప్రాయముల వెల్లడించిరి- ఆరోగ్యము, జేరుబాకీ భూములు, రైతుల కష్టములు, బాల్యవివాహాపద్ధతులవలన నష్టములు నగు విషయమునుగూర్చి యిష్టాగోష్ఠి సంభాషణ జరిగెను-వచ్చినవారియెడ గ్రామ ప్రముఖులు తమ సంతోషము ప్రకటించి కృతజ్ఞతను తెల్పిరి- అతిథులకు ఉపహారము, కాఫీ ఇయ్యబడినవి.

జిల్లా సంఘ కార్యదర్శి

శ్రీయుత ఎల్లారెడ్డిగారు (కరీంనగరము జిల్లా సంఘ కార్యదర్శి) గంభీరరావుపేటలో అధ్యక్షమహాశయుల కలిసికొనిరి-అచ్చటినుండి వారు జిల్లాపర్యటనములో వారివెంటనే సంచరించుచున్నారు- గంభీరరావుపేటలోని జనుల యుత్సాహము ప్రశంసనీయముగానున్నది.

ఎనుగంటలన్నాటికి అక్కడినుండి బయలుదేరి ౧౧గంటలకు సిరిసిల్ల చేరిరి.

హెచ్చింపు

ఉస్మానియా టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాదు యొక్క ప్రొఫెసర్ అగు వేచింగుగారి ఉద్యోగకాలము మరొక సంవత్సరము హెచ్చించిరి.

డా॥ నిజాముద్దీన్ అహమదుగారికి ఇవ్వబడు చిన్న విద్యార్థివేతనము యొక్క కాలము ముగిసిపోయినది. వీరు యూరోపులో ప్రాచ్యశ్రమము ప్రాచీనభాషా చరిత్రలో అనుభవము సంపాదించుటకుగాను మరొక సంవత్సరం పొడిగించిరి.

పాఠకులకు

మంథెనవిజ్ఞాన ప్రచారిణీ గ్రంథాలయ వార్షికోత్సవము ౧౯౩౭ ఫిబ్రవరి ౧౦, ౧౧, తేదులలో జరుపుటకు నిశ్చయింపబడినందున, అప్పుడే యీ పత్రికలో చేర్చబడిన ప్రత్యేకానుబంధమును అచ్చొత్తించితిమి; కాని ఉత్సవము ఆ తేదులలో జరుగక తిరిగి నిన్నటిరోజు జరిగెను అందుచే ఈపత్రికలో ఆనుబంధమునందించుచున్నాము.

సంపాదకుడు-

గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సం॥ర వైశాఖ బ॥ ౨

గురువారము

లాతీ సంస్థానము

ఇది మైసూరు, తిరువాన్కూరు, కాశ్మీరము మున్నగు సంస్థానములవలె గొప్పలగౌరవములేనిది. దీని వైశాల్యము దాదాపు ౨౨౦ చదరపు మైళ్లు, జనసంఖ్య ౧౮౦౦౦. ఇపుడిది ఠాకూర్ శ్రీప్రహ్లాదసింహజీ ప్రతాపసింహజీఅనువారి యధికారమునకులోబడియున్నది. సంవత్సరమునకు సరాసరి రూ ౧౪౦౦౦౦ ల ఆదాయముగలదు. బ్రిటిష్ప్రభుత్వమువారి కీసంస్థానమునుండి సంవత్సరమునకు రూ ౨౦౦౭ ను, దీనిపై అధికారముగల పెద్దసంస్థానప్రభుత్వమునకు రూ ౮౦౦౦లు కప్పము చెల్లించబడుచున్నది. హోదాలో ఇంతచిన్నదగు ఈ సంస్థానముయొక్క ఠాకూరుగారు కొలదిరోజుల క్రిందటనే తిరువాన్కూరు సంస్థానమార్గమననుసరించి, హరిజనులను తమతాలూకాల లోని దేవాలయములన్నిటిలోనికి పోనిచ్చుటచే, ఆసంస్థానముయొక్క ప్రకాశము విస్తరించినదైనది. ఈసందర్భమున అంకక్షేత్రములోని సార్వజనిక మందిరములో పూజచేసి, పై ఆజ్ఞనుప్రకటించుచు ఠాకూరుగారిట్లుచెప్పిరి:

"నేను నేనొక పెద్దదోషమును సవరించుచున్నాను. అన్నివిషయములలోను హరిజనులుతక్కిన నాప్రజలతో సమానాధికారములను ఇకమీదట అనుభవించగలుగుదురు."

శ్రీయుత ఠాకూరుగారు అంతటితో సరిపుచ్చుకొనలేదు. ఇపుడుసాధారణముగా దేవాలయములలో అర్చకులకు తాముచెప్పు మంత్రములలో తప్పులేచెప్పుచున్నారో ఒప్పులేచెప్పుచున్నారో తెలియదు. మంత్రముల గంభీరార్థము అంతకుముందే తెలియదు. చిత్తశుద్ధిలేని తంత్రములతోను నోటిఘోషలతోను కొంతకాలముగడపి తక్కినకాలము చీట్లపేకలతోనో ఇతరనిరర్థకములైన, ఒక్కొక్కప్పుడు అనర్థకరములైన, వ్యవహారములతోనో జన్మలనుపాడుచేసికొనుచున్నారు. లాథిసంస్థానఠాకూర్ గారికిది చాలవిచారమును కలిగించినది. తమవృత్తిస్వభావముచే ఎక్కువ తీరికగలవారలుగాన, అర్చకులు విద్యావంతులు సుగుణవంతులైయున్నచో సంఘమునకెంతో మేలుచేయుట కుపకరింతురనితలచి, ఠాకూరుగారు అట్టిమంచి అర్చకులను ఏర్పాటుచేయుటకైయత్నించుచున్నామని చెప్పినారు. ఠాకూరుగారి ఈప్రయత్నమెంతయు ప్రశంసనీయమైనది, భారతదేశమందు అట్టిమంచి అర్చకులులేని దేవాలయములకన్నిటికిని ఆదర్శప్రాయమైనది.

భారతదేశ హరిజనోద్ధరణోద్యమచరిత్రయందు తిరువాన్కూరు సంస్థానమును, బరోడాసంస్థానమును, ఇతర హోదాలలో ఈసంస్థానములతోసమానము కాని లాథిసంస్థానమును అగ్రస్థానము పొందినది. కాని మనసంస్థానములో మనస్థితియెట్లున్నది? రజతోత్సవసందర్భమున దయామయులైన మ. ఘ. వ. మనప్రభువుగారు తమకు అంటరానివాడే లేడనిరి. కాని హిందూసంఘములో వారికి అంటరానితనము తీసివేయబడలేదు. ఉదారాభిప్రాయముగల యువకులును, వృద్ధులును హరిజనసేవకసంఘము, ఆర్యసమాజమువంటిసంస్థలును మనరాష్ట్రములో హరిజనులను ఉద్ధరించుటకై తగు ప్రబోధముచేయుచున్నవి. కాని కొంతసనాతనులవైపునుండి ఈ హరిజనోద్ధరణకు సహాయము రావలసియున్నది. ఇదివరలో హరిజనోద్యమ ప్రారంభదినములలో గాంధిమహాత్ముని ఉపవాససందర్భమున మననగరమందు ఒకటి రెండు దేవాలయములలోనికి హరిజనులు రానీయబడిరి, జిల్లాలలోని మూలమూల గ్రామములలోకొన్ని దేవాలయములలోనికి హరిజనులు మొన్నసంవత్సరాది సందర్భమున రానీయబడిరి. కానిమొత్తముమీద మనరాష్ట్రములో హరిజనులకు ఇతర సవర్ణులతోపాటు దేవాలయములకు పోవుటకు హక్కు ఏర్పడినదని చెప్పుటకు వీలులేకపోగా, వారలకు తలతోక కూడ తెలియని మహమ్మదీయమతములోనికి వారలను చేర్చుటకు కొందరు యత్నించుచున్నారు. కాని మన సనాతనులహృదయములు దీనిచే చలించుటలేదు. మతసంరక్షకులనబడు సనాతనబ్రాహ్మణులు హరిజనులకు జన్మతోటె వచ్చిన హిందూమతమందుండుటకు సౌకర్యములనునిరాకరించుచు, తంటాలు పెట్టుటకంటె తమలో దొంగమతరక్షకులెవరో, ఎవరు బ్రాహ్మణ నామమున కనర్హులో వారలను సంస్కరించుటకు పూనుకొనుట మంచిధర్మము.

హైదరాబాదు రెసిడెన్సీ ఆజ్ఞలు

హైదరాబాదు రెసిడెంటుఅగు గౌ॥ సర్ డన్కన్ మెకెన్జీ, కె.సి.ఐ.ఇ. గారికి ౩ నెలల ౧౭రోజులు సగటుజీతముతోను తర్వాత ౨ నెలల ౧౭రోజులు సగము సగటుజీతములో సగముతోను ౧౯౩౭ ఏప్రిలు ౨౨వ తేది మధ్యాహ్నమునుకడి సెలవుగైకొనుటకు అనుజ్ఞయొసగబడినది.

వీరిస్థానములో ఆదే ౧౯౩౭ ఏప్రిలు ౨౨వ తేదినుండి పనిచేయుటకు భారతప్రభుత్వ రాజకీయశాఖలో చేరిన సి. హెచ్. గిడ్నీ, సి.ఐ.ఇ గారు నియోగించబడినారు.

హైదరాబాదు రైల్వేపోలీసు మొహతెమింఅగు జి.బి. డగ్గస్ఫుర్లీ గారికి సగటుజీతముపై ౧౭ ఏప్రిలు ౧౯౩౭నుండి ౨ నెలలవరకు సెలవీయబడినది.

౧౩ సంవత్సరముల బాలుని విపరీత మరణము

[విలేఖరి]

సికింద్రాబాదు ౨౬-౫-౩౭

నేడుగం. ౧౧ లకు రానిగంజు సమీపములో రయిలుకట్టమీదుగ ఒక చెవుడు బెస్తపిల్లవాడు వెళ్లుచుండగా యెదురునుండి బొంబాయి మేల్ వచ్చుచుండెను. మిక్కలి దగ్గరకురాగానె భయపడి కట్టక్రిందికిదుమికెను దగ్గరనున్న రక్షకభటులు పరుగెత్తుకొనివచ్చి పరీక్ష చేయగా తలబ్రద్దలై నెత్తుటితో నిండిపోయెను, టాక్సికారులో ఆస్పత్రికి తీసుకొని వెళ్లుచుండగా దారిలో మరణించెను. తిరిగి శవమును పోలీసుస్టేషన్ తీసుకొనిపోయిరి.

ఆదర్శ వివాహము

(విలేఖరి)

మే నెల ౧౯ వ తేది, గోషామహల్ లో, కీ॥శే॥ బత్తులరంగయ్యగారి కడసారి పుత్రుండగు చి॥ గంగారాముసకును, మ.రా.శ్రీ "సేవానిరత" ఈశ్వరిమల్లయ్య భాగవతులగారి జ్యేష్ఠపుత్రికయగు చి॥సౌ॥ శకుంతలాదేవికిని, వివాహముజరిగినది. దాదాపు వేయిమంది విందారగించిరి. ఈశ్వరిమల్లయ్యగారు అనవసరమైన వ్యర్థపుఖర్చులనుతగ్గించి, భోజనసౌకర్యములను ప్రీతికరముగా నేర్పాటుచేసి, ప్రతివిషయము, అనుకూలమగుసమయమునకు జరుపుచూ, మిలాఅగారవమునకు పాత్రులగుటవలన, అదిహిందువులందరు, యికమీదట పెండ్లిచేయునప్పుడు, తామెట్లు ప్రవర్తింపవలసినదియు, క్రియారూపమున ప్రకటించి పుణ్యముకట్టుకొనినారు.

గైర్ముల్కీల నియామకము

మన ఉస్మానియా విద్యాపీఠముయొక్క వివిధశాఖలకు ఇటీవల నలుగురు ఉపన్యాసకులు (లెక్చరర్లు) పంజాబునుండి నియమించబడి రప్పించబడినట్లు దక్కనున్యూస్ పత్రికవారు యొకటి తెల్పుచున్నది. మన ఉస్మానియా విద్యాపీఠము ప్రత్యేకముగ మన నిజాంరాష్ట్రముయొక్క అవసరములకై స్థాపించబడినదని చెప్పబడుచున్నది. అట్టి దీని స్థాపనజరిగి ౧౯ ఏండ్లైనవి. కాని ఇప్పటికిని ఇక్కడి లెక్చరర్లనవపులకు పంజాబునుండి ఎవరినైనా రప్పించవలసిన అవసరము తప్పలేదు-అయినను మన విశ్వవిద్యాపీఠమువారు పట్టభద్రులసంఖ్యను గణించుటకు ప్రభుత్వమువారు తీలపెట్టియున్నారు.

తాండూరు కన్యాపాఠశాల

(విలేఖరి)

తాండూరుగ్రామములోనికొంతమంది స్త్రీవిద్యాభిమానులవల్ల "కన్యాపాఠశాల" యను కొద్దిమంది బాలికలతో ౨ సంవత్సరములక్రిందట స్థాపించబడి దినదినాభివృద్ధిగాంచుచు ఇప్పటికి బాలికలసంఖ్య ౬౬ రకు హెచ్చినది. పాఠశాల పోషకవర్గమువారి కోరకపై సుల్తానుబజారు, బాలికల ఉన్నతపాఠశాలయొక్క ముగ్గురుబోధకులు అక్కడకువెళ్లి ఆపాఠశాలలోని బాలికలను ది ౧౪-౫-౩౭ తేదిన పరీక్షించిరి. అదినమున హాజరైనవారిసంఖ్య ౪౩. ఆపాఠశాలయొక్క గత ౨ సంవత్సరముల యొక్క ఆదాయవ్యయములపట్టిక విందు పొందుపర్చబడినది.

ఆదాయము	వ్యయము	నిల్వ
రు- అ- పై	రు-అ- పై	రు- అ- పై
1242-12-6	881-10-10	361-1-[illegible]

పాఠశాలలో తెలుగు, కన్నడము, మరాఠీయను మూడు భాషలలోను విద్య గరపబడుచున్నది మరాఠీ, కన్నడము బోధించుటకు ఒకరున్నా, తెలుగుబోధించుటకు యిరువురున్నా బోధకులున్నారు. బోధనాపద్ధతులు, విద్యావ్యాప్తి తృప్తికరముగాయున్నవి. పాలకవర్గమువారికృషి కడు ప్రశంసనీయముగానున్నది. ఈ వేసవికాలములో తాండూరువెళ్లి, పాఠశాల బాలికలపరీక్షించి వచ్చిన శ్రీయుత పట్టాభిరామయ్య, శ్రీమతులు నడింపల్లిసుందరమ్మ, వాణీబాయమ్మగార్లసేవ శ్లాఘనీయము.

కీ॥ శే॥ పండిత కేశవరావుగారి స్మారక దినోత్సవము

ది ౨౧-౫-౩౭ సాయంత్రము ౫ గంటలకు పండిత కేశవరావుగారి ౫ వస్మారకదినోత్సవము సుల్తానుబజారు, బాలికల ఉన్నతపాఠశాల భవనమందు జరుపబడెను. పలువురు ప్రముఖులు హాజరైరి. కేశవరావుగారినిగురించి యీదిగువతీర్మానము ఆమోదింపబడిన సభ ముగింపబడెను.

తీర్మానము

పండిత కేశవరావుగారు మొట్టమొదట తమజీవితమును సామాన్యగుమాస్తాగా ప్రారంభించి తమ బుద్ధికుశలతవల్ల హైద్రాబాదుకు అంతకుపూర్వమే హిందువునకు లభింపనట్టి హైకోర్టు జడ్జిపదవికి నియమింపబడిరి. వీరు చాలా శాంతస్వభావులు, మనోనిగ్రహులు. వారికితరులను అవమానించుట పాపమని తోచుచుండెడిది. వారు సామాన్యజీవనము, ఉన్నతభావము అనుతత్వమునుబట్టి ప్రవర్తించినారు. వీరికియెల్లప్పుడు చదువుటయందు ఆశమెండు, వీరు నాపాఠశాల స్థాపకులలో ముఖ్యులైయుండి నిరంతరముగసువరకు పోషకత్వమును వహించియుండుట వీరికిగల స్త్రీవిద్యాభిమానమును చాటుచున్నది. వీరు స్త్రీవిద్యావ్యాప్తికి జల్పిన కృషి ప్రశంసనీయము,

శాశ్వతమైన టప్పా

హిమాయతుసాగరు గ్రామమునందు తాత్కాలికముగ పరీక్షార్థము స్థాపించినటప్పాఖానా శాశ్వతపరచనైనది.

జాతర సెలవుదినము

గుల్బర్గాలోవున్న ప్రసిద్ధదేవాలయ ఉత్సవసందర్భమున ప్రతిసం॥రం ఒకరోజు సెలవుదినము గుల్బర్గామాత్రము యివ్వవచ్చునని ఫర్మానుగావించిరి

ఫిలిం నిషేధము

చాపర్ బదర్సువారి "ధిఫోర్జరీ ఆఫ్ ది లాయుస్ ఇన్ సైడర్" అనుఫిలిమును పెని దున్నీ ఆవరణలో ప్రదర్శించకుండ నిషేధింపబడినది.

తుంగభద్ర ప్రాజెక్టు

హైదరాబాదు, తీరు ౨౦

తుంగభద్రానది ప్రాజెక్టు నిర్మాణవిషయం తో యింకా పరిష్కారమొందఁబడకపోవుటచే, ప్రస్తుతము రాయచూరుజిల్లా రైతులు క్షామపీడితులగుచున్నందున నవ నిర్మాణశాఖవారు సింధునూరు తాలూకా గ్రామము దిల్ బహార్ గ్రామమువద్ద నొక ఆనకట్ట నిర్మింప ఆలోచించుచున్నారు. ఈకోటినుండి సుమారు ౬౦ మైళ్ళవరకు ఈనదియొక్క ఉపనది ప్రవహించును. మరియు ఎన్నియో వేల ఎకరముల భూమి సేద్యము కాగలదు. నిర్మాణ శాఖాధికారులు ఈఉపనదియొక్క కొలతలుతీసికొని బడ్జెటు సహితము సిద్ధపరచి ప్రభుత్వమునకు నివేదించుచున్నారు. ఈఆనకట్ట నిర్మాణముచే క్షామబాధ కొంతశమింపగలదు.

సుంకపుశాఖలో మార్పులు

హైదరాబాదు, తీరు ౨౦

సుంకపుశాఖలో ఇటీవల ఈక్రిందివిధముగా మార్పులు చేయఁబడినవి:-

ఔరంగాబాదుమహానూల్ఖాన మదదుగారు మొహతెమీంగారి క్రింద కీవరగాంవాలోని గీవరగాంవ్ పేటా మాత్రమేయుండును. మరియు లింగ్సుగూరు మహానూల్ఖానా మదదుగారు మొహతెమీం గారి క్రింద మాన్వితాలూకా డివిజన్ లోని ఉప్పల్, శివపూరుపేటాలు యుండును.

లింగ్సుగూరు మహానూల్ఖానాలో ౧౮ వేల రాబడి వచ్చినట్లును, కొలపరిస్థితులు అసందర్భముగనున్నను ఉప్పల్ పేటాలోకూడ గతసంవత్సరములకంటె గొప్పవృద్ధికలిగినట్లును తెలియుచున్నది. ప్రస్తుత న్యాంగుపద్ధతివలన, డివిజనుల మార్పులవలన మరియు అధికారు అపర్యవేక్షణమువలన యింకా అభివృద్ధియగునని ఆశ గలిగియున్నారు

ఉద్యోగవిషయములు

సహాయశాస్త్రవేత్తగ తాత్కాలికముగా నియమింపఁబడిన మౌల్వి సయ్యదు హాదీహుసేను బల్గరామిగారిని అదేపదవి ఖాయపరచిరి.

రాజకీయశాఖ కార్యదర్శి నవాబు హసన్ నవాజుజంగుబహదరుగారు ౧౩౪౬ ఫసలీ తీరు ౪ వ తేదినుండి రెండు నెలల సెలవుపై వెళ్లినందున వీరి సెలవుకాలములో మౌల్వి మహమ్మదు ముజహీరొద్దీన్ ఎం. ఏ., మదదుగారుగారిని తాత్కాలికముగా నియమించిరి.

ఎల్లందుతాలూకా తహశీల్దారు మీర్జా అష్ఫాక్ బేగుగారు తీరు ౩ వ తేదినుండి నెలరోజుల సెలవుపొందియుంటచే వీరిస్థానములో వరంగల్లు జిల్లామునతజిం మౌల్వి సయ్యదుకరముల్లాఖాన్ గారిని నియమించి వీరిస్థానే జిల్లాపేగేదారుయగు మీర్ సాదతుహుసేన్ గారిని యహాం—౧౨౦ ల వేతనముపై ఏర్పరచిరి.

గుల్బర్గామండలాధికారి నవాబు జహీరుయార్ జంగుబహద్దర్ గారిని మహబూబునగరము మండలమునకును, మహబూబునగరము తాత్కాలిక మండలాధికారి మౌల్వి మొయిద్దీన్ అహమదు రజ్వీగారిని గుల్బర్గామండలమునకు మార్చిరి—కాని కేశవరావు ప్రస్తుతము సెలవుపైనున్నందున వీరు సెలవుతీరినవెంటనే పదవిని స్వీకరింతురు.

బీదుమండలాధికారియగు మౌల్వి ఖుదూసుహుసేన్ గారు సెలవుపైవెళ్లినందున వీరిస్థానే జిల్లా రెండవ మండలాధికారి రాయ్ ఏకాంబరప్రసాదుగారిని తాత్కాలికముగ నియమించిరి. కాని మొదటివారు యీసంవత్సరము తీరు ౧౫ వ తేదీ మరణించినందున అదినమునుండి ప్రసాదుగారే పూర్తివేతనమునుపొందుచు తాత్కాలికముగ పనిచేయుచుందురు.

హైదరాబాదు పురపాలక సంఘము

హైదరాబాదు తీరు,౧౫:-

హైదరాబాదుపురపాలక సంఘముయొక్క ప్రస్తుతఆర్థికస్థితి బాగుచేయుటకుగాను మరియు ఆర్థికాధారము ఏర్పడుటకుగాను హోటల్లు మరియు ప్రకటనశాఖలపై అనుమతి నిబంధన ప్రయోగింపనున్నారు—

పైసంఘములో ఉద్యోగులుగానున్న బీద కూలీవాండ్లు, ఒజాడ్లుపూడ్చువాండ్లు మొదలగు వారికై పైసంఘపక్షమున ఇండ్లు కట్టింప ఆలోచించియున్నారు— యాఖాతు పురంలో గృహనిర్మాణ స్థలనిర్ణయమైనది.

సర్వెంట్సు ఆఫ్ హైద్రాబాదు

హైదరాబాదు,తీరు౧౬:-

హైదరాబాదు విద్యావంతులగు నవయువకులు, రహీంఅండ్ ఉద్యోగస్థుల భవనము కుంటలోడు, హైదరాబాదునందు నొక సభ జరిపి "సర్వెంట్సుఆఫు హైదరాబాదు"అను నొక సంఘమును స్థాపించిరి సంఘోద్దేశ్యము లివి:-

౧-హైదరాబాదురాష్ట్రపు గ్రామ విషయములందు రైతులకుసహాయము చేయుట. ౨-విజ్ఞానమునకు, కళలకు హైదరాబాదు కేంద్రస్థలముగనుండుటకు కృషిచేయుట, ౩- ఉపన్యాసములద్వారా మరియు అనుభవముచే రాష్ట్రప్రజలఆర్థిక,సామాజిక,పరిస్థితులు బాగుచేయుట. ౪-అవసరములనుబట్టి పురపాలక సంఘము వారులలో గ్రామప్రజలపక్షమున సంప్రతినిధులను ఎన్నుకొనజేయుట.

వంతెన నిర్మాణము

దేవునూగూరువద్ద కృష్ణానదికి వంతెననిర్మించుటకు పనులు ఆరంభింపఁబడినవి. కూపనిని గుత్తాగా తాతా ఐరన్ కంపెనీవారు పనిచేయ బడునని తెలియుచున్నది. ఈవంతెననిర్మాణము పూర్తిఅగుటకు సుమారు నాలుగుసం॥ రంలు పట్టును ఈవంతెననిర్మాణముచే హైదరాబాదునుండి రాయచూరువరకు నేరుగా మోటారు రాకపోకలసౌకర్యముకలుగును.

మదరాసు రాష్ట్రపు తాత్కాలిక మంత్రివర్గపు ఉడుకు

గుంటూరుజిల్లాలో చేరిన క్రొత్త పట్టణమందు ఆంధ్రకాంగ్రెసు సోషలిస్టుపార్టీవారు వేసంగిపాఠశాలనొకదానిని ఏర్పాటుచేయదలచిరి ఈపాఠశాలయందు ఆంధ్రయువకులకు రాజకీయవిషయములును, ఆర్థిక విషయములును, కవాతు వ్యాయామములను నేర్పుటకు తలపెట్టియుండిరి. విద్యార్థులు,విద్యార్థినులకు భోజనశాలలు మున్నగుఏర్పాటులన్నియు సక్రమముగ చేయబడెను. ఈపాఠశాలలో కమ్యూనిజం సిద్ధాంతములను నేర్పి విద్యార్థులను శాసనబద్ధమైన ప్రభుత్వమునకు ఎదురుతిరుగునట్లు ప్రబోధింతురని ప్రభుత్వమునకు అనుమానముగలదు.కనుక ఈపాఠశాలను శాసనవిరుద్ధమైన సంఘముగ ప్రకటించుటయైనది అని మదరాసుప్రభుత్వము వారు ప్రకటించిరి.

ఈఆజ్ఞనుఅమలుపరచుటకై గుంటూరుజిల్లా పోలీసుఅధికారులు రెండుమోటారుబస్సులనిండుగ రిజర్వుపోలీసులతో ౨౦ మే నాటిసాయంకాలము క్రొత్తపట్టణమునకు పోయిరి-అధికారులు ఆంధ్రరాష్ట్ర యువజనసంఘకార్యదర్శియగు శ్రీయుత వానిరెడ్డి శివలింగప్రసాదుగారిని అరెష్టుచేసి, పిమ్మట ౨౪గంటలలో పాఠశాలను ఎత్తివేయుటకు శాసించిరి— పాఠశాలలోని విద్యార్థులందరు వెంటనేసమావేశమై ఉత్తరువు నుల్లంఘించుటకు తీర్మానించుకొనిరి— పోలీసులు పాఠశాలభవనములన్నిటిని సోదాచేయగా ఒక్కకమ్యూనిస్టు మేనిఫెస్టోతప్ప మరేమియు దొరకలేదు— ౨౧ మే నాడుదయము ౬ గంటలకు ౧౨౦ మందివిద్యార్థులు కొత్తపట్టణమునుండి ౬౦ గజాలు పోయిరి— ఏగతిఉన్ననూ ప్రభుత్వమువారి ఉత్తరువునుల్లంఘించుటకు నిశ్చయించుకొని అక్కడనేయుండిరి— ౧౧ గంటల సమయం కాగా, పిదప పోలీసులువచ్చి శాసనోల్లంఘనమునకై బాధ్యులు. ముందుయున్న విద్యార్థుల నుండి ౩ గురు స్త్రీలను అరెస్టు చేసిరి— పిమ్మట ౧౨౦ మంది విద్యార్థులనొక్కొక్కరినిలాగి లాఠీలతో కాళ్లమీదను, పిడికిటితో ముఖముమీదను మందిదెబ్బలు కొట్టి, నూరుగజముల దూరమందున్న పోలీసు లారీవద్దకునెట్టిరి. అలారీలోవారలు ఒంగోలుకు పంపబడిరి— ఇంతలో జిల్లాకలెక్టరుగారువచ్చి తక్కిన విద్యార్థులనందరిని అరెస్టు చేసితిమనిరి— అంతటితోపోలీసులు లాఠీలతో కొట్టుట గ్రహింపనివేసిరి— గద్దకక్కి తీవ్రమైన గాయములు అగుటచే, వారలను సర్కారు ఆసుపత్రిలో చేర్పిరి—

౨౧ మే నాటి సాయంత్రము ఒంగోలుపట్టణములో జాతీయజెండాలను, ఎఱ్ఱజెండాలను ధరించి పురవీధులలో ఊరేగుచు కొండమీద దేవాలయమువద్ద పోలీసులచర్యలను నిరసించుటకై బహిరంగసభజేసిరి— సభజరుగుచుండగా సభలోనుండి ఇద్దరు పోలీసుసబిన్స్పెక్టర్లు ఈలవేసిరి— కాని రిజర్వుపోలీసు వచ్చేలోగా సభముగిసెను— రిజర్వుపోలీసువచ్చి కొంత అట్టహాసము చేసి వెళ్లిరి—

ఈపోలీసుచర్యలను నిరసించుచు ఆచార్య రంగాగారును, అయ్యదేవర కాళేశ్వరరావుగారును, పాఠశాలవ్యవస్థ నేర్పాటుగావించిన వీ. కామేశ్వరరావుగారును, ఇతర నాయకులును ప్రకటనలగావించినారు— ఈ అత్యాచారములనుగూర్చి విచారించిన నివేదికను పత్రికలలో ప్రకటించవలెనని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘమునకు సూచించుచు కాళేశ్వరరావుగారు ఆ సంఘసమావేశము వెంటనే జరుగవలెనని సూచించినారు—

బొంబాయిరాష్ట్రపు బడ్జెటు

బొంబాయి, మే ౨౧

బొంబాయిప్రభుత్వ ఆర్థికసభ్యుడు జమ్నాదాసు మెహతాగారు తయారుచేసిన బడ్జెటు అంచనాలయందు ౧౯౩౭-౩౮ సం॥ నకు ౨౫,౦౦౦ మిగులు సూచింపబడెను. బడ్జెటు శాసనసభ్యులకు అందజేయబడెను—

మొత్తమురాబడి ౧౨.౨౫ కోట్లు, వ్యయము ౧౨.౨౪౭౫ కోట్లు— ఈఅంచనాలు రెండవ అర్ధసంవత్సరమునకుమాత్రమే సూచింపబడినవి— ప్రథమ అర్ధసంవత్సరమునకు గవర్నరుగారే సూచించియుండిరి— మొదటి అర్ధసంవత్సరము లెక్కలనే అనుసరించియున్నవి— క్రొత్త మంత్రివర్గమువారు యిటీవల ప్రకటించిన కార్యక్రమమునందలి అంశములేమియు నిందు చేర్చబడలేదు— ఈకార్యక్రమమునందు కొంతభాగము యీసంవత్సరం ఖర్చులలోచేర్చబడును—

ఈవత్సరము ఖర్చులలో చేర్చబడిన మొత్తము ౧౨౫ లక్షలు— అది ఈదిగువరీతిగనుండును—

ఉచిత నిర్బంధప్రాథమిక విద్యకు	౪౧ లక్షలు
గ్రామవైద్య, నీటిసహాయము, పరిశ్రమలు వ్యవసాయాభివృద్ధులకు	౨౫ లక్షలు
భూమిశిస్తుతగ్గింపు	౨౪ లక్షలు
అడవిసౌకర్యములు	౫ లక్షలు
మద్యనిషేధము	౩౧ లక్షలు
మొత్తము	౧౨౫ లక్షలు

ఉద్యోగుల జీతములలో ౩౦౦ పైబడినవారికి తగ్గించవలెనను మొదటిసూచన వదలుకొనబడెను— దానివలన తగినరాబడిరాదని ఎంచబడెను—


శ్రీమతి నందగిరి ఇందిరాదేవిగారు

ఈనెల 1937 సంవత్సరము జరిగిన మద్రాసు మహిళా విశ్వవిద్యాలయపు ఎ. ఎ. డిగ్రీ పరీక్షయందు ఉత్తీర్ణురాలాయెను. హైదరాబాదులో బాలికల ఉన్నతపాఠశాల విద్యార్థిని.

అమెరికాలో పనివారల సౌకర్యమునకు శాసనము

వాషింగటను, మే ౨౧.

పనివారు వారమునకు ౪౦ గంటలు మాత్రమే పనిచేయవలయుననియు, కనీసపుజీతము ౪౦ సెంట్లు యుండవలయుననియు, బిడ్డలు ఫాక్టరీలలో పనిచేయకూడదని నిర్ణయించుచు ఒక చట్టమును ఆమోదింపవలయునని రూజ్వెల్టుగారు చిత్తుబిల్లును కాంగ్రెసు మహాసభకు పంపెదరని తెలియుచున్నది. ఏయేపరిశ్రమలకు శాసనము వర్తించునో నిర్ణయించుటకు ఒక కమిషను స్థాపింపబడునని కూడ తెలియుచున్నది.



ఇటలీ హంగరీ మంత్రుల ఆర్థికాలోచనలు

బుడాపెస్టు, మే ౨౧.

ఇటలీరాజుగారు ప్రస్తుతము తమమంత్రులతో హంగెరి ప్రధాననగరమగు బుడాపెస్టులో నున్నారు. నిన్నటిదినము ఆర్థిక రాజకీయ సమస్యలగురించి ఇటలీ హంగేరిమంత్రులు మూడుగంటలకాలము సంభాషణము జరిపిరి. ఇటలీరాజు మంత్రులతో కలిసి బుడాపెస్టు వదలిపోగానే జర్మనీమంత్రి వాన్ న్యూరత్‌గారు బుడాపెస్టుకువచ్చి హంగేరిమంత్రులతో సంభాషణలు జరిపెదరని తెలియుచున్నది.

షియాసున్నీల కలహము

లక్నో, మే ౨౧:—

షియాసున్నీల కలహము మధ్యాహ్నము ఎక్కువైనది. మొత్తము ౨౧మంది గాయపడిరి. జిల్లామేజస్ట్రేటు గరళకాస్కనుఉత్తరువు అమలు పరచుచుండిరి. కర్ఫ్యూఉత్తరువులు కూడ అమలు పరచుచుండిరి.

విక్టోరియావీధిలో రెండుసార్లు అగ్నిప్రమాదము తటస్థించెను. ఒక కొంపను యెవ్వరో కావలెనని నిప్పంటించి యుందురని అనుమానించిరి.

మే నెల ౨౦ తేది షియా తెగవారికి ఉత్సవదినము. మామూలుప్రకారము షియా తెగవారు ఆ దినమున ఊరేగింపు సాగించుచుండిరి. రాత్రి ౧౧ గంటలకు చాలమంది మిన్నీ తెగవారు అక్కడికివచ్చిరి. ఈ సంగతిని పోలీసువారికి టెలిఫోను ద్వారా తెలియజేసిరి. పోలీసువారు వచ్చేలోగానే రెండు తెగలవారు కలహించిరి. పోలీసువారువచ్చి శాంతినెలకొల్పిరి. ఈ సంగతి తెలిసి తెల్లవారగా, తమతమ ఇండ్లనుండి రెండు తెగలవారు కలహించిరి. ఇంగలో సిటీమేజస్ట్రేటు నచ్చి సున్నీలను సమ్మతింపజేసి ఇంటికి పంపిరి. పోలీసుసూపరింటెండెంటు, జిల్లామేజస్ట్రేటు వచ్చిన తర్వాత షియా తెగవారు పోలీసువారి సహాయమున తమ ఉత్సవమును సాగించిరి.

౧౫మంది గాయపడినట్లు తెలియుచున్నది. ఒకరిద్దరికి ప్రమాదకరమైన కత్తిపోట్లు తగిలెను.

పోలీసుకట్టుదిట్టములు చేసినప్పటికిని అక్కడక్కడ షియాసున్నీ తెగలవారు కలహించిరి. మొత్తముమీద ౨౧మంది గాయపడిరి. సాయంత్రము మరల కలహమేర్పడెను. కొన్ని పాతబస్తీలోని హైదర్‌గంజి ప్రాంతములలోని మకాములను ఆక్రమించిరి.

ఇండియా సెక్రెటరీగారి యాఫీసులో పత్రికాప్రతినిధులకు ఎక్కువ సౌకర్యములు

పాట్నా: మే ౨౧

పత్రికాప్రతినిధులకు యెక్కువ సౌకర్యము లొసగుటకు పాట్నా సెక్రెటేరియటులో నొక పత్రికాఫిసు తెరచినట్లు బీహారు ప్రధానమంత్రియగు మి॥ యూనసుగారిట్లు చెప్పిరి.

పత్రికలగూర్చి అన్ని సంగతులు తెలుపుటకు మనమే పత్రికలవారిని పిలిచి చెప్పవలెను. ఏదైనవిషయము రహస్యమైన తప్పు, దానిని యిటు తెలుపుట ప్రజలకు క్షేమముకాకపోయిన తప్ప, అన్నివిషయములను పత్రికలవారికి తెలియజేసెదము. ఏవిషయములను కొన్ని మేము వారినుండి దాచము. ప్రభుత్వము వారు తాము చేయు పనులన్నిటిని ప్రజలకు తెలుపుటకు పత్రికలే సాధనము, కావున మీరు ప్రజలయొక్క అభిప్రాయములను సరిగా సంగ్రహించుటకు మేము తోడ్పడెదము. మేము ప్రభుత్వము చేయుటలో ఏ యితర సంబంధము లేకుండ తెలుపుటకుగాను మీరు వారితో స్నేహమెను. పత్రికలకును, ప్రభుత్వమువారికి సన్నిహితసంబంధమేర్పడుటకు యిప్పుడే మేము ఇన్‌ఫర్మేషను ఆఫీసరు నొకనిని మేము నియమించితిమి. మీకు కావలసిన విషయములన్నిటిని తెలుపుటకు ఆయన సిద్ధముగా నుండును.

ఇండియన్ నేషన్ సంపాదకుడగు ఏ. ఎచ్. రాయిగారు పత్రికాప్రతినిధుల పక్షమున ప్రధానమంత్రికి వందనము లర్పించెను. తరువాత పత్రికాప్రతినిధులకు ఫలహారము లొసంగబడెను.

చందాదారులకు

ఈదిగువనెంబరుగల చందాదారులగడవు అమర్దాదనెలలో తీరిపోవును. కావున తమచందాధనమును తీరు ౨౫వ తేదిలోపలనే మాకుచేరునటుల మా కార్యాలయమునకు పంపప్రార్థించుచున్నాము. లేదేని ౨౫వ తీరు తర్వాత వీ. పి. చేయబడును. ఈదిగువ నెంబర్లు మీ అడ్రసులపైననే యుండును.

౩౧, ౩౩, ౪౩, ౪౯, ౬౪, ౬౮, ౭౦, ౭౪, ౭౭, ౮౩, ౯౯, ౯౧, ౯౩, ౯౪, ౧౦౩, ౧౧౩, ౧౨౧, ౧౨౩, ౧౩౦, ౧౩౨, ౧౩౫, ౧౫౪, ౧౪౩, ౧౪౫, ౧౪౬, ౧౫౪, ౧౫౫, ౨౨౫, ౩౪, ౩౯, ౩౭౫, ౪౧౩, ౪౨౯, ౪౬౬, ౪౯౯, ౫౨౩, ౫౪౫, ౫౭౭, ౬౦౦, ౬౧౨, ౬౧౫, ౬౦౭, ౬౦౯.

మేనేజరు.

నమ్మకముగల అందమైన వాచీలు

వెస్టుఎండ్ గడియారములు వందలకొలది సమానాలలో సరియైన కాలము చూపునవియై యున్నవి. యివి గట్టిగా తయారుచేయబడి చాలకాలము పనియిచ్చును. మీకు నమ్మకమైన గడియారములు కావలయునన్న మాపోటి ప్రఖ్యాతిగాంచిన కంపెనీలనుండియే కొనుడు. మీరు యిచ్చు సొమ్మునకు తగిన విలువగల గడియారము కొనవలెనన్న వెస్టుఎండ్ గడియారమునే కొనవలయును.

మినియేచర్ "ఎ-2 (పైది)
18 క్యారట్ బంగారము రు॥

మినియేచర్ "యు-3" (క్రింద)
18 క్యారట్ బంగారము రు॥ 85

మంచిరకములు ఏరుకొనుటకు మా ఉచిత పెద్ద కేటలాగుకొరకు వ్రాయుడు

వెస్టు ఎండు వాచ్ కంపెనీ,

బొంబాయి & కలకత్తా

WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

త్వరలో వచ్చుచున్నది.

స్థాపితము 1884 స్వర్ణోత్సవము 1934

మైసూరు మహారాజాగారి కృపాపోషితులు

గుబ్బి శ్రీచెన్నబసవేశ్వరస్వామి సంగీతమండలి, మైసూరు (రిజిష్టర్డు)

హైదరాబాదులో ప్రథమపర్యాయము ప్రదర్శనము. స్వర్ణోత్సవముకొరకు చాల ధనప్రయాసావ్యయముచే మనోహరమైన సీనులు, నవీనమైన విద్యుత్ యంత్రములచే తయారుచేయబడిన

కురుక్షేత్ర లేక భగవద్గీత

(కన్నడములో)

ఇంకను యితర ప్రఖ్యాతిగాంచిన నాటకములు రెసిడెన్సీవద్దయున్న వారిస్వంత ధనలక్ష్మి థియేటరులో ప్రదర్శింపబడును.
ఇతర వివరములకు వేచియుండుడు.
అందరి ప్రోత్సాహము కావలయును.

యస్. పి. నరసింహమూర్తి
మేనేజర్



సినోద రత్నాకర జి. వీరన్న
హాస్యరత్నాకర ప్రొప్రైటర్

స్పెయినులో యుద్ధము

౧౯వ తేది సాయంకాలము విద్రోహుల విమానములు వాలెన్సియామీద బాంబులు వేసినవి. ౩౦ మందిచనిపోయిరి. ౧౫౦ మందికి గాయములుతగిలినవి, కొన్ని బాంబులు బ్రిటిషు రాయబారి గృహముల పైపడినవి.

౧౯వ తేది సరగోస్సామీదికి ప్రభుత్వవిమానములు బాంబులువేయ ౧౫ మంది చనిపోయిరనియు, నూరుగురికి గాయములు తగిలినవని యు విద్రోహులనుచున్నారు.

బిల్బావో మే ౧౯.

విజర్ గ్వీపర్వతముమీద ఒకకొండను మరల స్వాధీనపరచుకొనినట్లు బాస్కులనుచున్నారు. దీనివలనఆకొండపైనున్నను విద్రోహసైన్యము కు చిక్కుకొనవచ్చును. ఉత్తరరంగములో విద్రోహులకు అపార నష్టము కలిగించితిమనియు, దెబ్బతిన్నవారిలో ఇటలీ, జర్మను జాతీయులుకూడ నున్నారనియు బాస్కులు చెప్పుచున్నారు.

సెంటు జీను డిలజ్ మే ౧౭.

అరుఓడలవిండుగ విద్రోహసైనికులు బిల్బావోకుపోవుచున్నారనియు, వదంతులు వినబడుచున్నవి.

బిల్బావో, మే. ౧౭.

రెండువేలమందిబాస్కుశిశువులను యింగ్లండుకు చేరుటకు బ్రిటిషుప్రభుత్వము అనుజ్ఞయిచ్చినది. హబానా" అనుఓడ నాలుగువేల మంది బాస్కుస్త్రీలను శిశువులను ఫ్రాన్సు దేశమునకు చేర్చుచున్నది. స్పెయినుసముద్ర పొలిమేరవరకు స్పెయినునౌకలును, అమీద బ్రిటిషునౌకలును "హబానా"ను అపద నుండి కాపాడును.

బిల్బావో; మే ౧౭:-

కొటలాన్సు విద్రోహుల సెనుకొక్కివిన్నట్లయిన బిల్బావో వొత్తిడితగ్గునుఅని బాస్కు అధ్యక్షుడు అగ్విర్రేగారు సెనార్ కంపెనీవారికి తెలియపరచిరి. ప్లానుసిద్ధము కాగానే ఆట్లేననిసెనార్ కంపెనీస్ వారు జవాబిచ్చిరి.

ఇంతలో విద్రోహవిమానములు అమోర్బీటా పట్టణముపై డైనమెట్ బాంబులువేసి తగులబెట్టినవి. నిన్నటిదినమంతయు జడివానకురియుచున్నను మంటలు చల్లారలేదు. పట్టణమును బాస్కులు విడిచిపెట్టలేదు.

అమోర్బీటా రంగములో ఆదివారముఉదయమునుండి మహాభయంకరముగ యుద్ధము జరిగెను. తుదకు మే ౧౭ నాడు విద్రోహులాపట్టణము ప్రవేశించిరి. బాస్కులు అంతటిలో వెనుకకుమరలిరి.

బిల్బావో; మే ౨౧:-

విద్రోహసైన్యములు ౨౪ మైళ్లుముందుకు నడచినవని విద్రోహులు ప్రకటించిరి. మిగ్విల్యాపట్టణము ఇంకనుతమ స్వాధీనములోనే ఉన్నదని బాస్కులు చెప్పుచున్నారు.

ఇదిఇట్లుండగా బాస్కుబిడ్డలు ౪౨౦౦ మంది హబానాఓడపై ఇంగ్లండుకు బయలుదేరిరి కాని తలిదండ్రులు బిడ్డలనుసాగనంప వచ్చియుండిరి. ప్రాణమైనను దక్కును అని సంతోషము, ఎడబాటువలన పట్టరానిదుఃఖము.

స్పెయినులో తిరుగుబాటు

ఇక రెండు నెలలలో చల్లారునట

స్పెయినువారి మొరాకోలో అలజడిరోజురోజుకు హెచ్చిపోవుచున్నది. విద్రోహసైన్యములోని అధికారులంకరును మాడ్రిడ్ ఇంకా తమవశము కాకపోవుటకు ఫ్రాంకోయే కారణమనుచున్నారు. ఇందుచే ఫ్రాంకో బయపడుచు అవసరమువచ్చిన బాలెరిక్ దీవులగుండా ఇటలీకి పారిపోవుటకు అంతయుసిద్ధముగా నుంచుకొనియున్నాడని ఫ్రాంకో సైన్యములో పనిచేసిన కెప్టెన్ రీస్ జానన్ అను ఒక బెల్జియను ఉద్యోగి అనుచున్నాడు. మరిరెండు నెలలలో తిరుగుబాటుపూర్తిగా అణగిపోవునని ఈయన నమ్మకము.

ఆర్థిక రాజకీయ శిక్షణా శిబిరముల నిషేధము

మదరాసు ప్రభుత్వాజ్ఞ

ఉదకమండలము మే ౧౦

గుంటూరు, క్రొత్తపట్నమువద్ద ఆర్థిక రాజకీయ శిక్షణాశిబిరమును వేసవిలో సెలవులలోనడుపుటకు యేర్పరచిరి- దీనివలన ప్రజాశాంతికి భంగముకల్గుననియు, న్యాయము అమలు,ఆజ్ఞలను భంగపరుచుటయే దాని అభిప్రాయము కావునను ఇండియన్ క్రిమినల్ లా అమెండు మెంటు అక్టు ౧౬వ సెక్షనుననుసరించి యిట్టి విద్యాలయములు శాస్త్రవిరుద్ధమనియు, కావునవాటిని నడపకూడదనియు మద్రాసుప్రభుత్వము ఆజ్ఞాపించినది-

---

సోవియటుల మృతసంజీవని ప్రక్రియ

కొందరు సోవియటుసైంటిస్టులు ఆర్కిటిక్ ప్రాంతములో చరిత్రకు పూర్వకాలమందుండిన వారల కళేబరములకై వెదకుటకు బయలుదేరినారు, అట్టికళేబర మేదేనిచిక్కిన,దానిలోజీవము పోయవలయునని వారలయత్నము. ఈసైంటిస్టులు గతసంవత్సరము ఎన్నియో శాస్త్రముల క్రిందచచ్చి ఆకారములోమాత్రము మిగిలియున్న ఒక సెల్లుకు జీవముపోసి మరల వృద్ధిజెందునట్లుచేయగలిగిరి. ఆర్కిటిక్ ప్రాంతములలో చలి విపరీతముగనుండుటచే ఆసెల్లుమొలకకు శ్లకుండ ఎండకుండ కాపాడబడినది. ఇట్లేమానవునిమాంసముగూడ కుళ్లకుండ కాపాడబడవచ్చుననియు, కావున మృతకళేబరములలో జీవముపోయుట సాధ్యమగుననియు ఈసైంటిస్టులనమ్మకము. ఆధునికశాస్త్ర పరిశోధన, ముఖ్యముగా కాలిఫోర్నియాలోని డాక్టర్ రాల్ఫుస్టేస్లిలార్డుగారి పరిశోధనవల్ల చచ్చినకుక్కల శరీరములను కొన్నిరోజులు చల్లనఆవరణలోనుంచి తిరిగి బ్రతికించవచ్చునని తేలినది. మనుష్యులవిషయములోగూడ నిట్లేచేయవచ్చునని డాక్టర్ మిార్డుగారినమ్మకము.

పూజారి దౌర్జన్యము

బీదరుకు సుమారు రెండుమైళ్ళ సమీపమున నరసింహస్వామి దేవాలయము గలదు- స్వామివారినిదర్శించుటకు సుమారుఅరఫర్లాంగువరకు చీకటిచేగప్పబడి నీటిచేసగమువరకునిండినగుహానుండినడువవలసియుండును. ఈదేవాలయముమిగుల ప్రసిద్ధిగాంచినదగుటచే, వందలమైళ్లనుండి వేలకొలదిజనులు దర్శించుటకువచ్చుచుందురు. ప్రతిశనివారము అసంఖ్యాకజనము దర్శించెదరు. పోవుటకు దీపముతో నిదిపోవుట చాలాఅసంభవమగుటచే అచ్చటిఅర్చకులుదీపము వెలిగించి జనులనులోనికిగొనిపోయి స్వామిదర్శనము గావించి వెలుపలికితెచ్చునరకు అర్చకులువెంటనుండు ఆచారమైయుండెను-శక్తికొలదిదక్షిణలిచ్చి వచ్చుచుండిరి. ఇటీవలి కొత్తపూజారిగారు ప్రతివారికి రెండణాలిచ్చిన గాని స్వామినిదర్శించుటకు వీలులేదనినిర్బంధముగా వసూలుచేయసాగినారు-డబ్బు వద్దలేని వారు గృహోన్ముఖులు కావలసినదేనా? యీపద్ధతి అసమంజసముగానున్నది కాబట్టిముఖ్యముగా బీదరువాసులు యీఆలయమందు శ్రద్ధవహించిన చిక్కులుతొలగిపోవును.

"ఒకభక్తుడు"

దొరసాని

రెండవపేజి తరువాయి

పాకిలిమాత్రం "ఊహూ" అంది— వచ్చే ఘోరపట్టుదలతో పట్టుపట్టినట్లు. ఏమీ తెలీలే అదొరసానికి. కనురెప్పపాటులో కలికి అవతారాన్ని తెల్చుకొని ఒకసారి మొగ్గను వైకిదాచింది. వెనుకకు తిరిగి తీగ లాగుతూ "రా" అని పిలుస్తున్న ట్లుకనుపించి "కౌబోలు"— గభుక్కున ఎగిరి కనపూరిలా వెనుకకు చివరకు పాకిపోయింది. తిగెలనన్నదాని విదల్చుకుంటూ, కాలిని పట్టుకొని లాగుతూన్న మొగ్గను వదల్చుకుంటూను. జరిగిపోయిన యీచిత్రాన్ని చూసి విభ్రాంతిపొందేడు పటేలుదొర. ఒక్కఅంగలో వాకిలిలాగేసి నైలపడి వెనుకకు వెళ్ళి విప్పారిరిచకళ్ళతో పరికిస్తున్నాడు. అప్పుడే పిడెంనుంచి కడినిచెట్టమీదుగా అతాడోలికలనుండి దిగుతున్న అపదను చూసి నిష్ఫురపోయాడు అడివినితిరిగే క్రూరజంతువులకైనా భయపడని యీపదును యీమనుష్యజంతువును చూసి భయపడి కోయదొరలువెళ్లిన అడివిదారినిబడి "రి...వ్వు"న పరుగెత్తింది.

కన్నులనున్నా కనబడని కౌమవాంఛ కిని కిస్తుందా?

* * * *

పరాభూతుడైన పటేలుదొరకూడా పరుగెత్తవారి భ్రిసాడు, ఆ వెంటనే.

సంజెముదేసినాదరే పదిఅడుగులు ముందే వుంటుందికొని పడును, పరుగేచేతకాని పటేలుకసిపట్టుబడుతుందా?

అప్పటికప్పుడే లోకబాంధవుడు ఎర్రగావున్న అకొండకోవలచాటున దాగుని దోయమలాడుతున్నట్లుండటంవల్ల చెట్లమీదికీనుకొండ ప్రసారం పడుతోంది. గూటిపక్షుల కిలకిలారవాలన్ని పనిపాటలవాళ్ళని బసలకు పిల్చుకుపోతున్నై.

పరుగెత్తుతూ పరుగెత్తుతూవున్న అకోయపడుచు సంకోచ సకలాకాశ్యగానిక రాతిజెట్టని సుళ్ళాలకాలిపోయింది భూమిమీదికి, పిల్లికిగాబ్బరిగా ఉదార్చేతల్లిమాస్తు వ్రూలనుతులసీనలతో పెదదెబ్బ భూమా ఆ ఇంతలో చిచ్చురుపడుగులావచ్చినాడు పటేలుదొర. మెదడులోగి పడిపోయిన ఆపిల్లను సహాయకాన్ని అగొన్నిరేలన్నెనా చెయ్యలేకపోయింది. నలుగెల్లె నుమనద్దన్ గుండెనడా. అయినప్పటికీ కన్నుల్లో పచ్చదిలిపోయెన్ని కౌమవాంఛా తృష్ణను మరింత ఉబికించింది. వచ్చిరావడంతోనే వాడుచారాలనింటిగాడు పటేలు. అదారకేటుండ్ కోయ యువతోవాడు యీఅత్యాచారాన్ని చూసి సహించలేక వెనకనేవచ్చి "ఊ"మనుచాడు పటేలుపిమీద ఇంపెల్ ఒద్దతో. నడుంవిరిగిన "బక్క" శ్వాస గొంతుకలో డొక్కపుట్టించి గిలగిలతన్ను కోట్లుచేసింది పటేలుదొర. పటేలు ప్రాణము యిప్పుడు పోయినదని పెకిలేచింది కోయపడుచు. ఎవుదుమన్నదితన ప్రాణనాథ తనగూడెపు కోయడొకె పరమకొటకంతో ప్రేమాలింగనం చేసుకుంది. ఇద్దరీవాళ్ళు వచ్చేటంతలోనే సంగతి నంగ్యాలు తెలుసుకుని తమనూగూడెంకి వా

అని పంతోషించారులంతా. కూతుర్నీ కొంతమంది సహచరుల్నీ యింటికిపంపి అక్కడేమని చేసేశారు పటేలుదొరవారిని.

పటేల్దొర పరలోకగతుడైన సంగతి తెలాదన్నా. జమూన్దార్లవిని ఘోడుఘోడుమంది యింటల్లిహోడ్. అడివిజాతితో అంత పరియాచకమా అనితనుకున్నారు గ్రామసులు. ఆనాటినించీ అహా(గూడెం)తో సంబంధవదలుకున్నదా గ్రామందొరసాని పేరుచెవితే దద్దరిల్లిపోతున్నారు ప్రజలూ, ప్రభుత్వమూను.

పటేల్దొర పరాభవాన్నించి రక్షించిన కోయదొరకు ఆకోయపడుచునిచ్చి వివాహంచేశారు ఏదోవాహా పౌరత్వసూచకమైన పనిచేస్తేగాని మగవాడికి వివాహప్రాప్తిలేదు. వాళ్లలో. అడివి పెళ్లినోటబడపోయే శుకంమొస్తరు పటేల్దొరనుంచి పడతినిరక్షించిన కోయవాడేగాడు పరిణయమాడాడు ఘోరకర్మచేసి. ఇహ మీద వాళ్లిద్దరూ అహాదేనికి "దొర" "దొరసాని" అయారు.

నవ్వులరాణి నిద్రలేచుట

"కొన్నికష్ట నష్టములచే కొంతకాలము నుండి మానవ్వులరాణిపత్రిక ఆగిపోయినది. మా ఆఫీసు బెజవాడనుండి తిరిగి బందరుకు మార్చి గరికపాటి వారి ఇంటినుండి పత్రిక నడుపవలె నిర్ణయించి యున్నాము." అని నవ్వులరాణిపత్రికా సంపాదకులు తెలియజేయుచున్నారు.

తాటస్థ్యవిధానసంఘము

లండను; మే ౧౯:—

స్పెయిను యుద్ధములో ఉభయపక్షములును విమానములనుండి బాంబులువేయు పద్ధతిని మానుకొనవలెనని తాటస్థ్యవిధానపు ఉపసంఘము వారు హితినొసంగుటకు నిశ్చయించుకొనిరి. పోరాటములకు ప్రోత్సాహ మొసగుచున్నార నదగిన విదేశీయులను స్పెయినునుండి పంపివేయుటకును, స్పెయినుదేశపు ధనమును యుద్ధమునకై ఉపయోగించుటను నివారించుటకును గూడ ప్రయత్నములు చేయుచున్నారు.

లండను; మే ౧౯:—

"మానవులకు విషవాయువులు ప్రయోగించినచో మేము నుపయోగించము." అని జనరల్ ఫ్రాంకోగారు విషవాయు ప్రతిషేధ సంఘ కార్యదర్శికి తెలిపెను. విషవాయువులను తాము మొదట ప్రయోగింపములని స్పానిష్‌ప్రభుత్వము క్రితమునుండి యిదివరకే తెలిపెను.

నిరుద్యోగ నివారణము

సరిహద్దురాష్ట్ర ప్రభుత్వమువారి కృషి

అబోట్టాబాదు: మే ౨౦

"నిరుద్యోగనివారణమునకు సరిహద్దురాష్ట్రమంత్రివర్గము వారత్యంత ప్రాముఖ్య మొసంగుచున్నారు— ప్రజలదారిద్ర్యమును జూచి, ఆగదరికి అన్నము కొనుకొనునట్లు చేయుటకు మంత్రివర్గమువారు కృషి చేసెదరు" అనితమ కార్యక్రమమునువివరించు మంత్రులు ప్రకటించుచున్నారు. ఈఉద్దేశ్యములో నిదివరకేవారు లాభదాయకములను నీటి కాలువలేర్పరచిరనియు, వ్యవసాయదారులయొక్కయు, పట్టణవాసులయొక్కయు సంపత్తునువృద్ధిచేయుటకు క్రొత్త నీటికాలువలు విచారించుచున్నారనియు ప్రకటన తెలుపుచున్నది— సాధ్యమైనంత తక్కువఖర్చుతో సాధ్యమైనంత యెక్కువలాభము తీయుటకు వారు ప్రయత్నించెదరు— రాష్ట్రసంపత్తులో అందరును పాల్గొనుటకై వ్యవసాయాభివృద్ధితో పాటు, రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధి కలిగించుటకు మంత్రులు కృతనిశ్చయులై యున్నట్లు తెలుపబడుచున్నది.

రాష్ట్రముయొక్క ప్రకృతిసంపత్తిని వృద్ధిచేయుటకు ధనమిచ్చువిషయము ఆలోచింపబడుచున్నది. నిర్ణయముగావింపబడగానే ప్రజలయొద్దనుంచుటయుంచబడును— సామాన్యప్రజల క్షేమము ను మంత్రివర్గమువారు ప్రధానలక్షమైనదిగా తలంతురు— పంటలుపండగానే స్వల్పధరలకు రయితులు తమధాన్యము నమ్మకొనవలసివచ్చుచున్నది— కనుకరయితులకు పరపతిసంఘములద్వారా ధాన్యమునకు మంచిధరలకమ్ముకొననట్లు చేసెదరు. పరపతిసంఘముల పోషణము మంత్రివర్గముల హెచ్చించెదరు— ప్రభుత్వోద్యోగులు కేవలము తమజీతముల కేచూచుకొనక ప్రజాసేవయే ముఖ్యమనితలంపవలెనని మంత్రులు చెప్పుచున్నారు— రాష్ట్రములో పశుసంతానమువృద్ధిచేయుటను మంత్రివర్గమువారాలోచించుచున్నారనియు, పశువులు మేతకై యేర్పాటులలో విరించుచున్నారనియు ప్రకటన తెలుపుచున్నది— మంత్రివర్గమువారు చెట్లు నాటుట, మేకలను పెంచుట, పశువులను పెంచుట మున్నగుపరిశ్రమలకు తోడ్పడుటకనుసూచనలవిచారించుచున్నారు. బాలురకు శిక్షణయొసగుటకు కొన్ని స్థలములలో పాఠశాలలు నెలకొల్పబడునని ప్రకటన తెల్పుచున్నది.

భారతదేశపు కోస్తా వ్యాపారములో జపాను అక్రమమైన పోటీ

ఇటీవల భారతదేశపు నాకా వ్యాపారములు తమకు జపానువారలనుండి పోటీచాల ఎక్కువైనదని గగ్గోలుపెట్టుచున్నారు. కాని జపానువారు అన్యాయమైన పోటీలేదనుచున్నారు. భారతీయవ్యాపారసుల మొఱలవలన జపానుప్రభుత్వమువారు భారతదేశపుకోస్తాఓడ వ్యాపారమంతయు వశపరచుకొన జూచుచున్నట్లు తేటతెల్లమగుచున్నది. ఇండియా ప్రభుత్వము వారిపుడు జపానుప్రతినిధులతో ఈ వివాదము నుగూర్చి సిమ్లాలో సంభాషించుచున్నారు. కోస్తావ్యాపారములో రేట్లు కాసనము చేసినిర్ణయించి జపానువారికంటె తగ్గింపురేట్లతో భారతీయులచేరతులను నష్టపెట్టకుండ చేయఖూనుటకుముందు భారతప్రభుత్వమువారు జపాను ప్రతినిధులతో నెమ్మదిమాటలతో కార్యముసాధించుటకెకను యత్నించగలరు.

పట్టాభిషేకములో పాల్గొన్నందుకు చర్య

ఏలూరు పట్టణకాంగ్రెసు సంఘములో సభ్యులగు దండుసారాయణరాజుగారు జిల్లాబోర్డుఅధ్యక్షులు ఆయన మొన్నటి ఆరవజార్జిచక్రవర్తి పట్టాభిషేకసందర్భపు ఉత్సవములలో జిల్లాబోర్డు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనవలెనని ఒకఆజ్ఞాపత్రిక, కాంగ్రెసువారు బోయిలను ఈపట్టాభిషేకములలోపాల్గొనవలదని చేసిననిర్ణయమునకు ఇదివిరుద్ధము.

ఆటిఆజ్ఞనుచేయుట తగనందువలన అందునుగూర్చి నారాయణరాజుగారిపై చర్యగైకొనుటకు ఏలూరు పట్టణపు కాంగ్రెసుకమిటీవారు జిల్లాసంఘమువారికి సిఫారసుచేయుచు మే ౨౧ తేదివాడు కతీర్మానము గావించిరి.

Saba & Co

The best medium for reaching 7 million Andhras of the State Advertise in Golconda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు

నిజాంరాష్ట్రీయ ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 12. | Thursdy 27—5—1937 | No. 6

లాఢీసంస్థానము తిరువాన్కూరు ననుసరించుట

లాఢీ; మే ౧౭:-

[illegible]తిరువాన్కూరు మహారాజా గారును బరోడా మహారాజా గారును హరిజన దేవాలయప్రవేశమునకు మొదట దారితీసిరి.

ఈసారి కతియవారు రాష్ట్రములోనున్న లాఢీసంస్థానములో ఠాకూరు సాహిబ్ గారు ఆ సంస్థానములోనున్న అన్ని క్షేత్రములలోను దేవాలయములలో హరిజనులెల్లరును ప్రవేశింపవచ్చునని ఆజ్ఞయిచ్చిరి. ఠాకూరు సాహెబ్ గారు దేవాలయములో పూజాకలాపము జరిపియే హిందూ మతగ్రంథములందును హరిజనులు దేవాలయములో ప్రవేశింపగూడదని నిషేధింపబడలేదనిరి. సోదరభావమునుగలిగి మతమునకేర్పడి[illegible]నిబంధనలనన్నిటిని తొలగించవలెననిరి

[illegible] నేను పెద్దదోషమును సవరించుచున్నాను. అన్నివిషయములలోను హరిజనులితర[illegible] ప్రజలతో సమానాధికారములను అనుభవింపగలరు." అని వాగ్దానమిచ్చిరి.

[illegible] దేవాలయములలోని అర్చకుల మూఢత్వమునుగురించి చెప్పుచు, [illegible] పెద్దకలకలమునిరి. కావున విద్యాధికులు సంఘమునకు మేలుకొలుపు [illegible] చేయుచున్నామనిరి.

[illegible] ముఖ్యప్రముఖుల కథయావారులోని [illegible] మహారాజులు కూడ [illegible] సాహెబ్ గారిని అనుసరింపవలెనని [illegible] పంపినసందేశములు చదువబడెను.

[illegible]లో ప్రభుత్వవిధానమును నిరసించు[illegible]

[illegible] ప్రభుత్వమువారు సేనలనుపంపించి విమానములనుండి బాంబులువేయించుచున్నారు-[illegible] భారతదేశమునకు [illegible] తెలుపుచు [illegible] సంపాదించుటకు [illegible] కాంగ్రెసు స్థాయిసంఘ [illegible] అధ్యక్షులు [illegible] బాంబులువేయుపద్ధతి అన్యాయమని [illegible] కాంగ్రెసు మహాసభలో [illegible] చేయుచుండెను [illegible] నిర్ణయమును నడపించియే- [illegible] నిర్ణయముల [illegible] ప్రభుత్వ [illegible] ఉద్దేశించుచు [illegible] లేదని మాత్రముపోయెను-

---

బాస్కులకు ఫ్రాంకో రాయబారం

సెంట్ జీన్ డిలజ్ మే ౧౯

"బిల్బావో పట్టణప్రజలును బిస్కేరాష్ట్రప్రజలును శరణాగతులైనచో ప్రజలధన ప్రాణాదులను సంరక్షించెదము, యుద్ధమునకు పూర్వముండిన ఉద్యోగులందరిని అట్లే ఉంచెదము

దేశమునకు ఆర్థికాభివృద్ధికలుగు ఉపాయములను విద్రోహులును బాస్కులును కలిసి నిర్ణయింపవచ్చును, వైరులు అంగీకరింపనిచో ఉమ్మడిగా కొంత ప్రదేశమును ఏర్పరచి అ[illegible]లనందరిని అక్కడచేర్చి వారికి హానికలుగ చేయుమని ఉభయులును ఒడంబడిక చేసుకొని యుద్ధము సాగింపవచ్చును" అని వినయపూర్వకముగా బాస్కు ప్రభుత్వమునకు ఫ్రాంకో ఒక రాయబారమంపినాడు.

బిల్బావో, మే ౨౦

కాస బాస్కురాష్ట్ర విదేశాంగమంత్రిమోండిస్సన్ గారు ఫ్రాంకో గారివద్దనుండి ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని ఎటువంటిదైన రాయబారమును చేరలేదు అనిచెప్పెను.

మిటాన్ బాంబులు ప్రేలుడు అరెస్టులు

పాట్నా; మే ౨

[illegible] మిటాన్ ఘాట్ లో బాంబు ప్రేలినందులకుగాను పోలీసులు ఇద్దరి యువకులను పట్టుకొనిరి-

ముగ్గురును ఈసంవత్సరములో అరెస్టుచేసి పాట్నా మేజస్ట్రేటు యెదుటకుతీసుకొనిరాగా వారిని [illegible]

వారిలో భాగాకలాల బాంబుకేసులో విడుదలచేయబడిన [illegible] గారుకలరు-

---

మనుష్యులు గాలిలో ఎగిరిపోవుట

భాగల్పూరు, మే ౧౭

భాగల్పూరులో శనివారము సాయంకాలము ఒకగంటసేపు పెద్దవడగండ్లవాన యు వర్షము కురిసినది-

న్యాయవాది అయిన నేనుకుడును భూములను పరీక్షించుటకువెళ్లియుండి గాలివీచుటవలన వారు [illegible] గాలిలో యెగిరిపోయిరి - కానివారికి గాయములేమియులేదు-

---

ఢిల్లీలో ప్రభుత్వముపై నిరసనము

మౌలానా [illegible] విహారీ గారిపై [illegible] మౌలానా అబ్దుల్ హాజీజ గారిపై నిషేధపుటుత్తరువును విధించినందులకు ఆ[illegible] ఢిల్లీకాంగ్రెస్ కమిటీవారియాధ్వర్యము క్రింద ఒకనిరసనసభ జరిగెను-మౌలానా క్వాయిద్, జగత్ కిశోర్ ఖన్నా, [illegible] సింగ్ గార్లు ఇట్టినిషేధములవలన ముస్లిములలో కాంగ్రెసు ప్రచారము చేయుట కేర్పడిన [illegible] చెప్పిరి- ప్రభుత్వచర్యను [illegible] తీర్మానముచేసిరి-

---

సామ్రాజ్య మహాసభ

ఇదివరకే నాలుగు సబ్ కమిటీలను ఏర్పాటుచేసి వానికి సభ్యులను నియమించిరి.

ఓడవ్యాపారము, విమాన యానములు వీటి నిగురించిన ఉపసంఘమునకు బరోడా మహారాజు గారును, రాజ్యాంగ ఆర్థిక సంబంధమగు ఉపసంఘమునకు సర్ జఫరుల్లాఖాను గారును నియమితులైరి.

దక్షిణ ఆఫ్రికా భారతీయుల సంగతి రాజ్యాంగోపసంఘములో ప్రస్తావనకుతెచ్చుటకు వీలుండదని సర్ జఫరుల్లాఖాను గారు చెప్పిరి. కానీవీరు ఊరకుండలేదు.[illegible] జి.యస్. బాజుపాయి గారును, హైదరాబాద్ మొదలగు ప్రతినిధులతో యీసమస్యనుగూర్చి చర్చించిరి

దక్షిణఆఫ్రికా ప్రభుత్వ ప్రతినిధులనుభారతీయప్రతినిధులను మరియొకసారి ఇక్కడ కలుసుకొనుటకూడ అనుకూలమే అయినది ఇటీవల దక్షిణాఫ్రికా యూనియన్ వారు ప్రవేశపెట్టిన చట్టముల విషయమునుకూడ వీరందరును యోచించిరి.

లండన్: మే ౧౯.

సామ్రాజ్యమహాసభ ముఖ్యప్రతినిధులసమావేశము ఈవేళ మధ్యాహ్నము ఒకటిమున్నావుకగంటకాలము జరిగినది.

రాజ్యాంగసమస్యల విషయమై ఒకఉపసంఘమును ఏర్పాటుచేసినతర్వాత యీడెన్ గారు విదేశాంగవ్యవహారములను సింహావలోకనముగ నుపన్యసించిరి.

హాల్సెంస్ ఒడంబడిక నాటినుండి నేటివరకును ఏర్పడిన యూరోపియనుసమస్యలను వివరించి యీడెన్ గారు చెప్పిరి. తర్వాత బాల్డ్విను గారు ఒకపదిరెండుమాటలు చెప్పిరి-

---

భార్యను వదలుటచే కుమారుని వారసత్వము తొలగించుట

రోమ్ మే ౨౦

స్పెయినుపూర్వము రాజుగా నుండిన అల్ఫాన్జోగారు తన జ్యేష్టకుమారుడైన కౌంటు కోవడోంగ గారితో సంబంధమువదులుకొన్నాడు.

కవుంటుకోవడోంగ గారు తనతండ్రి రాజ్యపదభ్రష్టుడగుటను ప్రతికూలభావము తెలుపు ప్రసంగములు చేయుచున్నాడనివిని అల్ఫాన్జో గారికి కోపముకలిగి యిట్లుచేసెనట.

కౌంటు కోవడోంగ గారు భార్యతో విడాకులు పుచ్చుకొన్నందునను, పునర్వివాహము చేసికొన దలచినందునను రాజ్యమునకు అనర్హుడయ్యెనని అల్ఫాన్జో అనుచున్నాడట.

మనుష్యులు గడ్డిని తినుచుండుట

షాంగ్ హై, మే ౨౦.

కమ్సూ, జెచువాన్, క్వెయిచా, హోనన్ రాష్ట్రములలో విపరీతమైన క్షామము వచ్చినది. కోట్లకొలదిప్రజలు తినుటకు అన్నములేక గడ్డిని, చెట్లబెరడును, బంకమట్టినితిని కడుపునింపుకొనుచున్నారు. అనిక్షామనివారణసంఘ నిర్వాహకులు ప్రకటించిరి.

విండ్సరు వివాహపు ఒడంబడిక

టూర్సు, మే ౧౦ ౧౯

ఫ్రెంచి శాసనప్రకారము "ఎవరిసొత్తువారిదే" అను షరతుతో విండ్సరుప్రభువు వార్ఫీల్డు సతి వివాహపుఒడంబడిక సంతకమయినది.

జూన్ ౩ తేదివాడు వివాహము కాగానే దంపతులు చాటోడికాండేనుండి వెడలిపోవుదురు.

అఖిలభారత మహిళా మహాసభ

మే ౧౫వ తేదీని ఉదకమండలము ఆనందగిరిలో అఖిలభారత మహిళామహాసభ జరిగినది మొదటఒక అరగంటసేపు సతీ జిన్స్ గారును నోహరముగా పియానో వాయించిరి. మిసెస్ గాల్ అధ్యక్షతవహించిరి

ఈసంఘము ౧౧ సంవత్సరములక్రిందటనేర్పడినది.

ఈసంఘము వీరిప్రయత్నములవలననే యీ సారిజరిగిన యెన్నికలలో ౫మిలియనుల స్త్రీలకువోటింగు అధికారము కలిగినది. [illegible] స్త్రీలు యెన్నికలలో అభ్యర్థులుగా నిలిచిరి.

ఈఅఖిలభారత మహిళాసంఘము ఒక కేంద్రకార్యాలయమును స్థాపింపనున్నది.

సంఘము విద్యాశాఖకు కార్యదర్శినియగు లావెరిస్ విద్యావ్యాప్తికై సంఘము చేయుచున్న ప్రయత్నములను చెప్పిరి. పిదప పలువురుస్త్రీలు ఉపన్యసించిరి.

హైదరాబాదులోని మహిళామండలికి ఉపాధ్యక్షురాలగు లేడీటాస్కర్, సభకువచ్చియుండిన మిసెస్ గాల్, మిః బేగ్, బరోడా యువరాణి, బాబ్బిలిరాణి. మున్నగువారిని అభినందించిరి. ఆమె హైదరాబాదులో స్త్రీలకు సత్ప్రవర్తనలవడుటకు వివేకముగుసభలను జరుపుట, దానికినిజాము గారి రజతోత్సవనిధినుండి ద్రవ్యసహాయముగలిగించుట మున్నగువాటిని తెలియజేసినది.

సభకు పోయినవారిలో వార్మ్ వాకరు సతీ శ్రీమతి కమలా దేవి ఛటోపాధ్యాయ మున్నగువారుండిరి.

బెంగాల్ అసెంబ్లీ [illegible] జనరల్ స్థానమునకు కాంగ్రెసుతరఫున అభ్యర్థిగానున్న సత్యప్రియబెనర్జి (ఎక్సడిటెన్యూ) గారిపై ప్రభుత్వమువారు అన్నినిషేధపుటుత్తర్వులను తీసివేసిరి.

బొంబాయి కసాయివారి సమ్మె

బొంబాయి, మే ౧౯

బొంబాయి మ్యునిసిపాలిటీ మార్కెట్టులలో మాంసము [illegible]వారందరును జీవజంతువులు యెక్కువచేయవలెనని సమ్మెకట్టిరి-ఆసలుబజారులో కసాయిదుకాణములు గిలవారు [illegible] మందియైయుండిరి, వీరినిమిత్తమై ౧౮౦౦మంది యితరవర్తకులు సమ్మెచేసిరి-

బొంబాయిబజారులో నేటిదినము మాంసమారావేలేదు- ఈసమ్మెను బొంబాయి కసాయివారి యూనియన్ నడుపుచున్నది.

Printed and Published [illegible] Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy